క్లుప్తంగా

ఏపీ మోడల్ స్కూల్ తనిఖీ



టీచింగ్ నోట్స్, టీచర్ డైరీలను పరిశీలిస్తున్న లక్ష్మీనారాయణ

పొందూరు: మండలంలోని వావిలపల్లిపేటలోని ఏపీ మోడల్ స్కూల్‌ను ఎస్ఎస్ఏ ఏఎంఒ లక్ష్మీనారాయణ శనివారం తనిఖీ చేశారు. టీచర్స్ టీచింగ్ నోటు పుస్తకాలను, డైరీలను పరిశీలించారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోలజీ ప్రయోగ శాలలను, లైబ్రరీ పుస్తకాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను, సంబంధిత బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేశారు. ఇంటర్మీడియెట్ విద్యార్థులతో సంభాషించారు. ప్రిన్సిపాల్ ప్రభాకరరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

కాకర్లవాని చెరువు పరిశీలన



రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీఓ రంగయ్య

జలుమూరు: చిన్నదూగాం పంచాయతీ పరిధిలోని కాకర్లవాని చెరువు (సర్వే నంబర్ 48, 59)లో ఉన్న ఆక్రమణల తొలగింపుపై పూర్తిస్థాయి వివరాలు ప్రభుత్వానికి నివేదించనున్నామని శ్రీకాకుళం ఆర్డీఓ సీహెచ్ రంగయ్య అన్నారు. చెరువును శనివారం పరిశీలించారు. ఆక్రమణల తొలగింపుపై సాధ్యాసాధ్యాలను రెవెన్యూ, సర్వే, విద్యుత్, పంచాయతీ తదితర శాఖల అధికారుల నివేదిక కూడా తీసుకోనున్నామన్నారు. చెరువు మొత్తం విస్తీరణం, ప్రస్తుతం ఉన్న విస్తీర్ణం, ఇందులో అక్రమ కట్టడాలు ఎంతమేర ఉన్నాయని పరిశీలించామన్నారు. డీటీ శ్రీనివాసరావు, మండల సర్వేయర్ తత్ర నాగేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మౌలిక వసతులపై కేంద్రానికి నివేదిక



వివరాలు సేకరిస్తున్న అధికారులు

జలుమూరు: గిరిజనుల మౌలిక వసతులపై పూర్తిస్థాయి నివేదిక ఐటీడీఏ పీఓ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నామని మండల పరిషత్ పరిపాలన అధికారి దామోదరరావు అన్నారు. మర్రివలస పంచాయతీ పరిధి ఎస్టీ మాకివలస, జెమినివలస, గార్నివలస గ్రామాల్లో శనివారం పర్యటించారు. విద్య, వైద్యం, తాగునీరు, రోడ్లు, ఇళ్లు, విద్యుత్‌తో పాటు అక్కడ చదువుతున్న విద్యార్థులకు వసతి సౌకర్యాలు, అంగన్‌వాడీ కేంద్రాలు తదితర సౌకర్యాలు పూర్తిస్థాయిలో ఉన్నాయా, లేదా అని స్థానికులకు అడిగి తెలుసుకున్నారు. ఎంఈఓ బి.మాధవరావు, గ్రామీణ నీటిసరఫరా విభాగం ఏఈ చైతన్య, పంచాయతీ విస్తరణ అధికారి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామికి పుష్పాభిషేకం



పుష్పాలతో అభిషేకం నిర్వహించిన దృశ్యం

సారవకోట: మండలంలోని చీడిపూడి కల్యాణ వెంకటేశ్వరస్వామిని శనివారం పుష్పాభిషేకం నిర్వహించారు. బరాటం మోహనరావు దంపతులు 300 కేజీల చామంతులు, గులాబీలతో స్వామివారి విగ్రహానికి అభిషేకం నిర్వహించినట్లు అర్చకులు రామానుజాచార్యులు తెలిపారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక, విశేష పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రజాప్రయోజనం కలిగే పనులు చేయాలి



అవగాహన కల్పిస్తున్న ఏపీఓ సోమేశ్వరరావు

జలుమూరు: ఉపాధి పథకం ద్వారా ప్రజలకు ఉపయోగపడే పనులు చేసేందుకు మేట్లు మరింత శ్రద్ధ తీసుకోవాలని ఏపీఓ పట్ట సోమేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని ఉపాధి కార్యాలయంలో శనివారం మేట్లుకు శిక్షణ ఇచ్చారు. రోజువారి వేతనం రూ.277 పడేలా కొలతలు ప్రకారం పని చేయాలన్నారు. సమయ పాలన పాటించాలన్నారు. మస్తర్లలో తేడాలు ఉండకూడదన్నారు. సాంకేతిక, క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం



బూర్జ: జంగాలపేటలో మహిళకు అభివాదం తెలియజేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

- శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన

బూర్జ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమం పథకాలకు పెద్దపీట వేస్తున్నారని శాసన సభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని ఉప్పినివలస పంచాయతీ జంగాలపేట, ఏబీసీపేటల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఎవరికైనా అర్హత ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే సాంకేతిక కారణాలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జంగాలపేటలో రూ.38 లక్షలు, ఏబీసీపేటలో రూ.48 లక్షలతో జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయిల కార్యక్రమానికి శంకుస్థాపన చేశారు. జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు, తహసీల్దార్ ఎస్.రమణారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు బగాది నారాయణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఇసాయి వెంకట్రావు, మాజీ ఏఎంసీ చైర్మన్ గుమ్మడి రాంబాబు, ఉప సర్పంచ్ కరణం అనిల్‌నాయుడు, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సరిపురం శ్రీను, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గడపగడపలో సంతోషం..

సారవకోట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన నవరత్నాలతో ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరిందని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని గోవర్ధనపురం, అర్లి, నారాయణపురం, కురమ్మన్నపేట గ్రామాల్లో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుడు తాడేల రామదాసు ఆధ్వర్యంలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందతున్నాయన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోను భవద్గీతగా సీఎం జగన్ భావించి అమలు చేస్తున్నారని, ఏ ఒక్కరి ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాలు లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతున్నాయన్నారు. దీనిని గమనించి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతుగా నిలవాలని కోరారు. పార్టీ సీఈసీ మెంబర్ ధర్మాన పద్మప్రియ, తాడేల పూర్ణిమ, కొండాల బాబూరావు, బాడాన కృష్ణారావు, శంకరబాబు, ఇసై షణ్ముఖరావు, పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, లైవ్ స్టాక్ అసోసియేషన్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నక్క తులసీదాస్, పార్టీ నాయకులు యాళ్ల శ్యామసుందరరావు, రావాడ శ్రీనివాసరావు, పల్లి కృష్ణారావు, రంజిత్, వెలమల సింహాచలం, కొండాల రాజు, గొర్లె ఢిల్లీరావు, వ్యవసాయాధికారి కేసీహెచ్ వెంకటరావు, విద్యుత్ శాఖ ఏఈ రమేష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సారవకోట: గోవర్ధనపురంలో సంక్షేమ పథకాల లబ్ధి పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక

సారవకోట: మండలంలోని గోవర్ధనపురం పంచాయతీ అర్లి గ్రామానికి చెందిన ఎనిమిది కుటుంబాలు శనివారం వైఎస్సార్‌సీపీ నాయకుడు తాడేల రామదాస్ ఆధ్వర్యంలో నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నచ్చడంతోనే వైఎస్సార్‌సీపీలో చేరామన్నారు. తాడేల పూర్ణిమ, బాడాన కృష్ణారావు, శంకరబాబు, వైస్ ఎంపీపీ గుణుపురం రామారావు, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, లైవ్ స్టాక్ అసోసియేషన్ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నక్క తులసీదాస్, పార్టీ నాయకులు వెలమల సింహాచలం తదితరులు పాల్గొన్నారు.




పార్టీ కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

చిత్ర లేఖనంలో ప్రత్యేక తర్ఫీదు



చిత్రలేఖనంలో తర్ఫీదు పొందుతున్న విద్యార్థులు

సారవకోట: మండలంలోని అలుదు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు చిత్రలేఖనం పోటీల్లోనూ రాణిస్తున్నారు. పాఠశాలలో పనిచేస్తున్న చిత్రలేఖన ఉపాధ్యాయుడు జన్ని రమేష్ విద్యార్థులకు చిత్ర లేఖనంలో ప్రత్యేక తర్ఫీదు ఇస్తున్నారు. అన్ని తరగతుల నుంచి విద్యార్థులు చిత్ర లేఖంలో ప్రతిభ కనబరుస్తున్నారు. ఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రతి ఏటా రాష్ట్ర స్థాయిలో (విజయవాడ) జరిగే చిత్రలేఖ పోటీల్లో పాల్గొని బంగారు, వెండి పతకాలు సాధిస్తున్నారు. విద్యార్థులు పాఠశాలలో తరగతి పుస్తకాలకు పరిమితం కాకుండా సామాజిక వికాశం, పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తీసుకోవల్సిన చర్యలు, నీటి సంరక్షణ చర్యలు, పాఠశాల పరిసరాలు ఏ విధంగా ఉండాలి, జాతీయ నాయకుల చిత్రాలను వేస్తున్నారు. దీంట్లో 8వ తరగతి విద్యార్థులు వేసిన మానవ పరిణామ క్రమంలో భాగంగా ప్రస్తుతం వినియోగంలో ఉన్న మర మనిషిని కూడా చూపించి వేసిన చిత్రం ఆకట్టుకుంటుంది.



విద్యార్థులు గీచిన మానవ పరిణామ క్రమంతో పాటు ఉన్న రోబో

సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం

- నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

సారవకోట: గ్రామ స్థాయిలో సుపరిపాలన అందించేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సచివాలయాల వ్యవస్థ తీసుకువచ్చి, గ్రామాల్లో పక్కా భవనాలు నిర్మించి సుపరిపాలన అందిస్తున్నారని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని పెద్దలంబలో నూతనంగా నిర్మించిన సచివాలయ, రైతు భరోసా, వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయాల ఏర్పాటు చేయక ముందు సుదూర ప్రాంతాల నుంచి మండల కేంద్రాలకు వెళ్లేవారని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో సచివాయాలలోనే అన్ని సేవలు అందుతున్నాయన్నారు. గ్రామాల్లోనే పక్కా భవనాలు నిర్మించి ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తున్నట్లు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, సర్పంచ్‌లు ఇసై షణ్ముఖరావు, బాడాన కృష్ణారావు, శంకరబాబు, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, జలుమూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొంగు కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

పరామర్శ..



పాతపట్నం: సింగుపురంలో సతీష్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: మండలంలోని కొదూరు పంచాయతీ సూర్యనారాయణపురం గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యురాలు కొప్పల గీత అత్త ఆదిలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి శనివారం సూర్యనారాయణపురం గ్రామానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే సింగుపురం గ్రామానికి చెందిన డోల టేకేశ్వరరావు, కొంగరాపు కరువమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆ గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులు డోల సతీష్, కొంగరాపు లక్ష్మీనారాయణను పరామర్శించారు. పరామర్శించిన వారిలో చీకటి పద్మరాజు, తూలుగు ప్రవీన్, ఇసై గోపాలరావు, తదితరులు ఉన్నారు.



నరసన్నపేట: శ్రీధర్‌ను పరామర్శిస్తున్న కృష్ణచైతన్య, నాయకులు

తంగుడు కుటుంబానికి..

నరసన్నపేట: మేజరు పంచాయతీ నరసన్నపేటలోని బొడ్డవలసకు చెందిన తంగుడు మాకయ్య ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య శనివారం పరామర్శించారు. కామయ్య కుమారులు శ్రీధర్, రమాధర్, గిరిధర్, కుమార్తె నీరజను పరామర్శించి ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి, సర్పంచ్ బూరల్లి శంకర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు రాజాపు అప్పన్న తదితరులు ఉన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

పొందూరు: ఏపీటీఎఫ్-2024 క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ-2 పట్నాన రాజారావు, సీనియర్ ఏపీటీఎఫ్ నాయకులు దండా సూరిబాబు శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రమణరావు, ప్రధాన కార్యదర్శి తేజేశ్వరరావు, విజయకుమార్ పాల్గొన్నారు.

ట్యాబ్‌ల పంపిణీ



ట్యాబ్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ మురళి

నరసన్నపేట: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పోటీ ప్రపంచానికి తగినట్లుగా ఉండేందుకు వీలుగా 8వ తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తున్న ట్యాబ్‌లను విద్యార్థులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళి అన్నారు. మండలంలోని ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 54 మంది విద్యార్థులకు శనివారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. సర్పంచ్ పోలాకి నర్సింహమూర్తి, హెచ్ఎం హర్షవర్ధన్ శర్మ, ఉపాధ్యాయుడు సతీష్, స్కూల్ కమిటీ చైర్మన్ ఆనందరావు, ఎంపీటీసీ సభ్యురాలు నడిమింటి లక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు పోలాకి రమణయ్య, సతివాడ రామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

లెర్నింగ్ బై డూయింగ్ తరగతుల పరిశీలన

పోలాకి: ప్రస్తుత పరిస్థితుల్లో ఏ వ్యవస్థలోనైనా నైపుణ్యం కలిగి ఉంటేనే యువత రాణించగలుగుతారని డీవీఈఓ కె.ప్రకాశరావు అన్నారు. శనివారం పోలాకి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వృత్తి నైపుణ్య కోర్సును చదువుతున్న విద్యార్థుల లెర్నింగ్ బై డూయింగ్ తరగతులను ఆయన పరిశీలించారు. ఎడ్యుకేషన్ కం ట్రెనింగ్‌గా విద్యార్థులు భావించాల్సిన కోర్సులకు ఎప్పుడూ డిమాండ్ ఉంటుందని అన్నారు. నైపుణ్యం కలిగిన యువత నేడు ప్రపంచానికి ఎంతో అవసరమని చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు బీవీఎల్ నర్సింహరావు, శ్రీమతి దేవి, కె.కూర్మస్వామి, కళాశాల ప్రిన్సిపల్ గోవిందరావు తదితరులు ఉన్నారు.

క్షేత్ర పర్యటనలతో విజ్ఞానం

బూర్జ: విద్యార్థులు క్షేత్ర సందర్శనల ద్వారా విజ్ఞానం పెంపొందించుకోవచ్చని పెద్దపేట ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు అన్నారు. మండలంలోని పెద్దపేట ఆర్ట్స్ సంస్థ ద్వారా న్యూఢిల్లీకి చెందిన కర్త ఫౌండేషన్ 120 మంది విద్యార్థులకు సంస్థ చేపట్టిన వివిధ రకాల కార్యక్రమాలపై శనివారం అవగాహన కల్పించారు. గోపిదేవిపేట, కుసుమి గిరిజన గ్రామాల్లో తయారు చేసిన మోడల్ వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి, వాటర్ షెడ్ కార్యక్రమాల ద్వారా అమలు చేసిన పద్ధతులపై అవగాహన కల్పించారు. మన్యం సహజ ఎఫ్‌పీఓ సీఈఓ బి.శంకరరావు, పెద్దపేట ఆర్ట్స్ స్వాచ్ఛంద సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

మనోవికాసం కల్పిస్తాం..

ఆమదాలవలస: విద్యార్థుల్లో విజ్ఞానం అనే జ్ఞాన జ్యోతి వెలిగించి మనోవికాసాన్ని కల్పించడమే శ్రీసత్య సాయి విద్యా జ్యోతి ఆవశ్యకత అని రాష్ట్ర సత్య సాయి సేవా సంస్థల విద్యా జ్యోతి ఇన్‌చార్జ్ ఎస్.వి.ఎస్.గురుప్రసాద్ అన్నారు. ఆమదాలవలస జోన్ పరిధిలో ఉన్న తాళ్లవలస కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో శనివారం సాయంత్రం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ పాఠశాలను విద్యాజ్యోతి పాఠశాలగా మార్చి, మంచి విలువలతో కూడిన విద్యను అందిస్తామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ స్ఫూర్తివంతమైన కథనాలు వివరించారు. ఈ ఏడాది నవంబర్ 3వ ఆదివారం నుంచి ఈ పాఠశాలను ప్రతీ వారం సందర్శించి రామాయణం, మహాభారతం వంటి పురాణ కథలు, ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులు ఆశయాలకు అనుగుణంగా ఏ విధంగా తయారు కావాలనే అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జోనల్ కన్వీనర్ ఎం.జనార్దనరావు, స్కూల్ ప్రిన్సిపాల్ శిరీష, తదితరులు పాల్గొన్నారు.



మెళియాపుట్టి: సుందరాడలో క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

ఉల్లాసంగా.. ఉత్సాహంగా..



ఆమదాలవలస రూరల్: కనుగులవలసలో క్రీడాకారులతో స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆడుదాం-ఆంధ్రా క్రీడా పోటీల ద్వారా గ్రామీణ క్రీడాకారుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయడమే ప్రభుత్వ ధ్యేయమని స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస మండలం కనుగులవలసలో శనివారం క్రీడా పోటీలను ప్రారంభించారు. క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజాన్ని తీర్చిదిద్దాలనే ఆశయంతోనే గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ విభాగాల్లో క్రీడలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మెళియాపుట్టి మండలం సుందరాడలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను ఎమ్మెల్యే రెడ్డి శాంతి ప్రారంభించారు. ఆమదాలవలస, నరసన్నపేట, పాతపట్నం నియోజవకర్గాల్లోని పలు సచివాలయాల పరిధిలో క్రీడా పోటీలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

- సాక్షి నెట్‌వర్క్



పొందూరు: కింతలిలో క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు



కొత్తూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కర్లెమ్మ గ్రామ సచివాలయం క్రీడాకారులతో వైఎస్సార్‌సీపీ నాయకుడు లోతుగెడ్డ తిరుపతిరావు, ఎంపీటీసీ సభ్యుడు వి.గౌరి

సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

- పాతపట్నం చేరుకున్న 'జగనన్న సంక్షేమ పథకాల' ప్రచార యాత్ర

పాతపట్నం: గార మండల కేంద్రానికి చెందిన గొర్లె సన్యాసిరావు, గొర్లె దుర్గాప్రసాద్ ద్విచక్ర వాహనంతో 'జగనన్న సంక్షేమ పథకాల' ప్రచారంలో భాగంగా శనివారం పాతపట్నం చేరుకున్నారు. పాతపట్నంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృతంగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యే వారికి సూచించారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే అభినందించారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2024లో మళ్లీ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాలనే కృతనిశ్చయంతోనే రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ద్విచక్ర వాహనంతో యాత్ర చేస్తున్నామని, అందులో భాగంగా శనివారం ఉదయం శ్రీకాకుళం నియోజకవర్గంలో యాత్ర ప్రారంభించామన్నారు. శ్రీకాకుళం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు పర్యటిస్తున్నామని సన్యాసిరావు, దుర్గ ప్రసాద్ తెలిపారు.



సన్యాసిరావును అభినందిస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి